సీఎంఆర్ త్వరగా అప్పగించాలి

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- రైస్ మిల్లర్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష

రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, జూన్ 11: సీఎంఆర్ త్వరగా అప్పగించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా రైస్ మిల్లర్లను ఆదేశించారు. పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఫాల్ట్ రైస్ మిల్లర్లు, వానకాలం 2023-24కి సంబంధించిన సీఎంఆర్ చెల్లింపులపై రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ చెల్లించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతేడాది వానకాలానికి సంబంధించిన సీఎంఆర్ సెప్టెంబర్‌లోగా అప్పగించాలని సూచించారు. పౌరసరఫరాల సిబ్బందికి రోజువారీగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం వారి పరిధిలోని మిల్లుల నుంచి సీఎంఆర్ డెలివరీ చేయించాలన్నారు. సీఎంఆర్ గోదాముల్లో నిల్వ చేయాలని ఎఫ్‌సీఐ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల, ఇతర శాఖల అధికారులు, రైస్‌మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు సహకరించాలి

రుణ లక్ష్య సాధనలో బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. జిల్లాలోని బ్యాంకర్లతో మంగళవారం ఆమె మార్చి త్రైమాసిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు రుణాలు తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలో మార్చి త్రైమాసికంలో వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ. 3206 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలు రూ. 862 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వీధి వ్యాపారులకు సంబంధించి మూడో విడుతలో 1064 మందికి రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. సూక్ష్మ చిన్న, మధ్యతరహా రుణాల కింద రూ.439 కోట్లు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 308 మందికి మంజూరు చేసినట్లు తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ కింద ఇప్పటికే 240 యూనిట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వశక్తి సంఘాలకు రూ. 643 కోట్లు, పట్టణాల్లోని సంఘాలకు రూ. 75 కోట్లు అందించినట్లు తెలిపారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అరుణ సబిత, నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్‌డీవో సాయితేజ రెడ్డి, డీఆర్డీవో సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, ఎస్‌బీఐ అధికారి రవీంద్ర సింగ్, కేడీసీసీబీ డీజీఎం టీవీ స్వామి, టీజీబీ ఆర్ఎం రాజన రేంద్ర, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

- జడ్పీ స్థాయి సంఘ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

వైద్యాధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ పక్కన జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, జూన్ 11: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సూచించారు. పట్టణంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ స్థాయి సంఘ సమావేశం జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. స్థాయి సంఘ సమావేశంలో విద్య, వైద్యం, మహిళా, శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, జగిత్యాలలో బెస్ట్ అవెలబుల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చూడాలని, బీర్‌పూర్‌లో పీహెచ్‌సీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని సూచించారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చూడాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. మెడికల్ కాలేజీలో పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రత్యేకాధికారులకు సూచించారు. మారుమూల గ్రామాల ప్రజలు బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, సరిపడా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రఘువరణ్, స్థాయి సంఘాల చైర్మన్లు, జడ్పీ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: మండల కేంద్రంలో రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి వాణి, ఎంపీపీ రవళి

రైతులకు అవగాహన

మల్యాల/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్, జూన్ 11 : మల్యాల, ఇబ్రహీంపట్నం, సారంగాపూర్ రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలకు వివిధ పంటల సాగుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయాధికారి వాణి, మల్యాల ఎంపీపీ ఆగంతం రవళి, వ్యవసాయాధికారులు దీపిక, దీపక్, తిరుపతి నాయక్, నరేశ్, శ్యామ్‌కుమార్, హరీశ్, రవళి, వెంకటేశ్, ఎంపీడీవో స్వాతి, రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల, జూన్ 11: పట్టణంలో కరీంనగర్ మెడికవర్ దవాఖాన, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గుండె పరీక్షల శిబిరం నిర్వహించారు. 120 మంది నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులకు బీపీ, షుగర్, ఈసీజీ, తదితర పరీక్షలను వైద్యులు రామనాథం, నాగరాజు చేసి, మందులు అందజేశారు. కార్యక్రమంలో మెడికవర్ దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పెండెం మహేందర్, ఉపాధ్యక్షుడు మర్రిపెల్లి గంగరాజం, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ మర్రిపల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, దవాఖాన మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, చంద్రశేఖర్, సాయితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యుడిని పరీక్షిస్తున్న వైద్యురాలు

బీడీ కమీషన్ ఏజెంట్‌పై చర్యలు తీసుకోవాలి

మేడిపల్లి, జూన్ 11: భీమారం మండలం దేశాయిపేటలో జేపీ టోబాకో బీడీ కంపెనీ కమీషన్ ఏజెంట్ సత్యంపై చర్యలు తీసుకోవాలని బీడీ కార్మికులు మంగళవారం డిమాండ్ చేశారు. తమను అసభ్య పదజాలంతో దూషిస్తూ, మానసికంగా వేదింపులకు గురి చేస్తున్నాడని కంపెనీ మేడిపల్లి సెంటర్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్నె సురేశ్, బీడీ కార్మికుల సంఘం నాయకులు శ్రీగాద దేవదాస్, భూమయ్య, మునుగూరి హన్మంతు, వెన్నె మహేశ్, పిట్టల నారాయణ, ఎదులాపురం గంగారాజం, అన్వేష్, బీడీ కార్మికులు లావణ్య, రజిత, లాస్య, జ్యోతి, మౌనిక, అనసూర్య, రాజమణి, లక్ష్మి, రాజగంగు, రమ్య, సంయుక్త, శ్రీలత, జల, హేమశ్రీ, మంజుల, సమ్రిన్ బేగం, మాధురి, అంజలి, సుమలత, సునీత, గంగోత్రి, విమల, లహరి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ తిరుపతి

కోరుట్ల, జూన్ 11: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణపై కమిషనర్ బట్టు తిరుపతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, వాహన డ్రైవర్లు వార్డుల వారీగా కేటాయించిన ప్రాంతాల్లో చెత్త సేకరణను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య పనుల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా మెలగాలని సూచించారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

ఘనంగా రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

మారుతీనగర్, జూన్ 11: పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, గౌడ సంఘ సభ్యులు, కులస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాంల అప్పగింత

యూనిఫాంలను అప్పగిస్తున్న ఏపీఎం సమత

పెగడపల్లి, జూన్ 11: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుట్టించిన యూనిఫాంలను మంగళవారం అందజేసినట్లు ఐకేపీ ఏపీఎం సమత పేర్కొన్నారు. మండలంలోని 35 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలలకు సంబంధించి 1654 జతల ఏకరూప దుస్తులు వచ్చినట్లు తెలిపారు. యూనిఫాంలను అన్ని పాఠశాలలకు పంపిణీ చేసేందుకు గానూ మండల విద్యావనరుల కేంద్రంలో అప్పగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ శశికుమార్, ఆపరేటర్లు రాము, ప్రదీప్, మండల సమాఖ్య కార్యదర్శి సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, జూన్ 11: కొండగట్టు అంజన్న ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. దొంగలమర్రి నుంచి కొండగట్టు ఆలయం వరకు మూడు కిలోమీటర్ల మేర భక్తుల వాహనాలతో ట్రాఫిక్ జామ్ కాగా, స్వామివారి దర్శనానికి సుమారు 2 గంటల సమయం పట్టింది. ఆలయ ఈవో ఆకునూరి చంద్రశేఖర్ భక్తుల రద్దీని బట్టి ఆలయ సిబ్బందికి సమాచారం చేరవేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. స్వామివారిని సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకున్నారని, ఆలయానికి వివిధ సేవల రూపంలో రూ. 12 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాసశర్మ, చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సంపత్, బండ లక్ష్మారెడ్డి, లక్ష్మీ రాజం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల, జూన్ 11: జగిత్యాలలో బెస్ట్ అవలెబుల్ స్కూల్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మాదిగ యువజన సేవా సంఘం సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాదిగ యువజన సేవా సంఘం సభ్యులు బొల్లారపు మహేశ్, చిర్రరెడ్డి, కేజీరామ్, వేల్పుల లక్ష్మణ్, సంకురి సతీశ్, రాగుంట్ల రాజేశ్, నక్క శంకర్, సతీశ్, దివాకర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కథలాపూర్, జూన్ 11: ప్రభుత్వ చిహ్నంపై రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫొటో ఉండేలా చూడాలని తహసీల్దార్‌కు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్సీ నాయకులు రమేశ్, కైలాశ్, రాజేందర్, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- బీర్‌పూర్ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రమేశ్
- మండల సభ్యులకు సన్మానం

సారంగాపూర్, జూన్11: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకాధికారులు తమవంతు కృషి చేయాలని ఎంపీపీ మస్కర్తి రమేశ్ పిలుపునిచ్చారు. బీర్‌పూర్ మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, వచ్చే నెల 4న తమ పదవీకాలం ముగుస్తుందని తెలిపారు. ఈ ఐదేండ్లలో తాము ఎంతో అభివృద్ధి చేశామని, భవిష్యత్‌లోనూ ఎలాంటి పదవులు లేకున్నా ప్రజల కోసం సేవ చేస్తామన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సహకారంతో బీర్‌పూర్‌లోని రక్షిత మంచినీటి పథకం మరమ్మతులకు రూ.3.70కోట్లు మంజూరైనట్లు తెలిపారు. మండలంలో 18 సర్కారు బడుల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. తహసీల్దార్లు అనవసర ప్రశ్నలు వేయకుండా.. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటనే భూమి రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధి పనులపై సభ్యులు చర్చించారు. అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీల అధికారులు సన్మానించారు. సమావేశంలో జడ్పీటీసీ పాతపద్మ, వైస్ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్‌రావు, ఎంపీడీవో లచ్చాలు, ఎంపీవో రామకృష్ణ రాజు, డిప్యూటీ తహసీల్దార్ బొమ్మకంటి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ పోలుసాని నవీన్‌రావు, మండల సభ్యులు ఎడ్ల సృజన, ఆడెపు మల్లేశ్వరి, రంగు లక్ష్మణ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండిళ్లలో చోరీ

కొడిమ్యాల, జూన్ 11: మండల కేంద్రంలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నాగుల అఖిల సోమవారం గంగాధర మండలం సర్వారెడ్డిపల్లిలోని పుట్టింటికి వెళ్లింది. తన ఇంట్లో అత్త ఐలమ్మ ఉండగా, సాయంత్రం భోజనం చేసి ఇంటికి తాళం వేసుకొని పక్కింటికి వెళ్లి నిద్రించింది. మంగళవారం ఉదయం ఐలమ్మ నిద్ర లేచి వచ్చి చూసే సరికి ఇంటితో పాటు బీరువా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. రెండు తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి ఆభరణాలు, రూ. 50 వేలు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. అఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మేడిపల్లి, జూన్ 11: కొండాపూర్ గ్రామానికి చెందిన జంగిలి గణేశ్ ఈనెల 9న ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి చెప్యాలలోని బంధువుల ఇంటికి వెళ్లారు. సోమవారం రాత్రి వచ్చి చూసే సరికి ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా, బీరువాలో భద్రపరిచిన రూ, 14,500 నగదు, 7 గ్రాముల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గణేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు.

చెక్కు అందజేత

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 11: కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో ఇటీవల హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెందాడు. కాగా, పోలీస్ కార్పస్ ఫండ్ ద్వారా రూ. 50 వేల ఆర్థిక సాయం మంజూరైంది. పట్టణంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం ఆంజనేయులు కుటుంబానికి చెక్కు అందజేశారు. పోలీసు శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు.

నర్సింగాపూర్‌లో బడిబాట ర్యాలీ

జగిత్యాల రూరల్, జూన్ 11: నర్సింగాపూర్‌లో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా అవగాహన ర్యాలీ తీశారు. ఎంపీపీ మహేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దివ్య, ప్రధానోపాధ్యాయుడు నరేందర్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించవచ్చు

జగిత్యాల, జూన్ 11: వినియోగదారులు తమ నెలవారి విద్యుత్ బిల్లు ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చని జగిత్యాల సర్కిల్ ఎస్ఈ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీఎన్పీడీసీఎల్ మొబైల్ యాప్, వెబ్ సైట్ www.tgnpdcl.com, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం ద్వారా చెల్లించవచ్చన్నారు.

మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

మల్యాల, జూన్ 11: బల్వంతాపూర్ శివారులోని వరద కాలువ కట్టల నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు. ట్రాక్టర్ల యజమానులు బొబ్బిలి రాజమల్లు, సంగాని మల్లయ్య, దొమ్మాటి ప్రసాద్, జంగిరి శ్రీశైలం, మెడిగొప్పుల రఘు, డ్రైవర్లు కోను గోవర్ధన్, కోను నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పిడుగుపాటుకు ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధం

కథలాపూర్, జూన్ 11: మండలంలోని భూషణరావుపేటలో సోమవారం రాత్రి పిడుగు పడడంతో పిల్లిగుట్ట ఏరియాలో పలువురి ఇండ్లల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయినట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని బాధితులు రవినాయక్, చిన్నయ్య, శంకర్, తదితరులు కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల/కథలాపూర్, జూన్ 11: మల్యాల విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను బుధవారం తొలగిస్తున్నట్లు ఏఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మల్యాల టౌన్, గుడిపేట, మల్యాల ఎక్స్‌రోడ్ ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, తాండ్రియాల గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని ఏఈ భూమేశ్వర్ తెలిపారు.

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

జగిత్యాల రూరల్, జూన్ 11: పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలని సీడీపీవో వీరలక్ష్మి కోరారు. పట్టణంలోని 42వ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేసి చిన్నపిల్లలకు అవగాహన కల్పించారు. అలాగే, తేజస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సఖీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. సూపర్‌వైజర్ స్వరూపా రాణి, అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

నంచర్ల రామాలయంలో విప్ పూజలు

పెగడపల్లి, జూన్ 11: పెగడపల్లి మండలం నంచర్లలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంగళవారం విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములుగౌడ్, శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, విజయభాస్కర్, సతీష్‌రెడ్డి, తిరుపతి, ప్రవీణ్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక

జగిత్యాల రూరల్, జూన్ 11: జిల్లాలోని బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి సమీకృత జిల్లా కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం అడిషనల్ కలెక్టర్ రాంబాబు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, తదితరులు లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. ఒకటో తరగతిలో 75 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. 10 మందిని వెయిటింగ్ లిస్టులో ఉంచారు. అలాగే, 5వ తరగతిలో 76 మందిని ఎంపిక చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 10 మందిని వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచినట్లు తెలిపారు.

హనుమాన్ దీక్షాపరుల కానుకల వేలం

మల్యాల, జూన్ 11: కొండగట్టులో హనుమాన్ చిన్న, పెద్ద జయంత్యుత్సవాల్లో భక్తులు సమర్పించిన ఇరుముడుల్లోని కొబ్బరి కాయలు, ఇత్తడి గంటలు, ఎండు కుడుకలు, రుద్రాక్షమాలలు, పోకలు, ఖర్జురాలను వేలం పాట ద్వారా విక్రయించినట్లు ఆలయ ఈవో ఆకునూరి చంద్రశేఖర్ తెలిపారు. మిశ్రమ బియ్యం కిలోకు రూ. 23, ఇత్తడి గంటలు కిలోకు రూ. 440, ఎండుకుడుకలు కిలోకకు రూ. 70 చొప్పున, రుద్రాక్షమాలలు గంపగుత్తగా 3,66,000, పొట్టు తీయని కొబ్బరికాయలు గంపగుత్తగా రూ. 60,000కు పాట పాడగా హక్కులను కల్పించామన్నారు. బియ్యం, కుడుకలు, గంటలు తూకం వేసి అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, శ్రీనివాసశర్మ, సునీల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే

కోరుట్ల రూరల్, జూన్ 11: మండలంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటా అందిస్తున్న మంచినీటి సరఫరాపై ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో మంగళవారం సర్వే చేపట్టారు. ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తిను బండారాల దుకాణాల్లో తనిఖీలు

కోరుట్ల, జూన్ 11: పట్టణంలోని పలు హోటళ్లు, స్వీట్ షాపుల్లో మంగళవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. పరిశుభ్రత పాటించని హోటల్ నిర్వాహకులకు జరిమానా విధించారు. పట్టణంలోని స్వీట్ హౌస్‌లు, బేకరీలు, హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత పాటించాలని అధికారులు సూచించారు. తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, రమేశ్, పాల్గొన్నారు.

బీసీ సంఘాల సూచనలకు ప్రాధాన్యమివ్వాలి

జగిత్యాల టౌన్, జూన్ 11: కుల గణన సర్వేలో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాల సూచనలకు ప్రాధాన్యమివ్వాలని బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహనరావుకు వినతి పత్రం ఇచ్చినట్లు టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షుడు భాస్కర్, జిల్లా కార్యదర్శి శివప్రసాద్, బీసీ నేతలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి కలెక్టర్ అభినందన

జగిత్యాల టౌన్, జూన్ 11: మల్యాల మండలం రామన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు అనంతుల సదాలక్ష్మి డాక్టరేట్ అందుకున్నారు. కాగా, మంగళవారం ఆమెను కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, డీఈవో జగన్మోహన్‌రెడ్డి అభినందించారు.

మిషన్ భగీరథ ఇంటింటా సర్వే పరిశీలన

జగిత్యాల రూరల్, జూన్ 11: మండలంలోని చల్‌గల్ గ్రామంలో మంగళవారం మిషన్ భగీరథ మంచినీటి సరఫరాపై అధికారులు చేపట్టిన ఇంటింటా సర్వేను కలెక్టర్ యాస్మిన్ బాషా పరిశీలించారు. సర్వే అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 30,787 ఇండ్లల్లో సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సాయి ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

గొల్లపల్లి, జూన్ 11: చెందోలి గ్రామంలోని సాయి ఆంజనేయ స్వామి ఆలయ 12వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, విప్ లక్ష్మణ్‌కుమార్ హాజరు కాగా ఆలయ అర్చకులు ఘన స్వాగత పలికారు. స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర్ ర